# మున్ని పంపు

## ••క్రొవ్విడి లక్ష్మన్న••••

చాపకింద నీరులా వొచ్చేడు మా బుచ్చి. దగ్గిరచుట్టం కూడా, అంతకన్నా దగ్గిర స్నేహితుడున్నూ. చావు కబురు చల్లగా చెప్పేడు, మా జానకి రామయ్యని టెక్కలి బదిలీ చేస్తారుట అని. దశాబ్దం క్రితం శాస్త్ర క్రమం వొదిలేసిన జానకిరామయ్యని, పాపం, సుదీర్ఘాన్ని ఒంటరిగా స్మరించి పూర్వాశ్రమం పునస్స్మరణం చేసేను—ఏడో క్లాసుకి చెప్పడానికి ఏదో క్రొత్తదిగులు! దాని పర్యవసానంగానే యీ బదిలీ "హెడ్మాస్టరుగా వేస్తున్నారు" అన్నాడు బుచ్చి బుచ్చి. అసలు కేంటికి బుచ్చికి ముందు ఏనాడో అప్పన్న గారు చెప్పేరు. యీ శ్కేష్ట సాధలో అతనికి శోజాలు మారుతాయి అని. వి సంకు కూడా కదులుతోంది అప్పుడే కారం బేవాలాయి. యిరిక ప్రయాణం కాకుండా ఎలాగుంటుంది?

ఇంట్లో అందరూ మురిసిపోయేరు. పూర్ణమ్మగారయితే మరీని "తుళ్ళొ కలెరంటే ఎంత పనో, స్కూల్లో హెడ్మాస్టరంటే అంత పాడులు వినుకున్నానో ని మానసంలో?" అని కూతురికి చెబుతూ, క్రొత్త పేట్ల స్కూళ్ళా, వాళ్ళచేత ఏపని ఎలా చేయించుకోవాలో అన్నీ బోధచించింది. అర్థాలు వద్దాయి. అందరూ అప్పుడ్లో పడారు. ఫస్టు ఎసిస్టెంటు మొదలు డ్రైటరు వరకు అంతా వొచ్చి ఎరిక పరుచుకున్నారు. స్టూడెంట్సు రెండురోజుల్లో పరీక్షలేస్తారనీ అవలంటూ పరుగుంటే కొత్తాడిగా ట్యూషన్లు యిట్టే కుదిరిపోతాయనీ ధరవరా బుచ్చేరు కతిమ్మ మేస్టర్లు

• * * *

మా జానకిరామయ్యని అన్ని సైకొలజికల్




నారసింహ లేహ్యము
సంగాదుతో వేరివది. దేహము
శక్తి, వివృత్తువవర్గా హరించి
బలము రక్తవృద్ధికల్గించును. 20 తు
లప్పు రు. 1-4-0. పోస్టేజిరు. 1-1-0
పి. వి. అండ కంపెనీ ఆయుర్వేద వద్దూను,
కొడవలూరు (PO) నెల్లూరుజిల్లా.


మెత్తన్న. మెత్తగా బుజగించి చెప్పాలి కాని కసురుకొంటే చదువు అసలు రాదని వాడి థీరీ. ఓనాడు గ్రామరు పాఠం చెప్పి క్లాసులో ఓ ప్రశ్న వేసేడు. ప్రశ్నేకింటి యొక్కటో అడిగేడో తెలియక కాబోలు, ఎవ్వరూ కదలకుండా ఊరుకున్నారు. రెండు నిముషాలు ఆగి "నువ్వు చెప్ప నాయనా" అన్నాడు, మొదటి బెంచీ మీదున్న ఓ కూసుమీసాల అబ్బాయిని చూసి, వాడు కాస్త పడెన్‌గా గుండె ఆగి పోతూన్న వాడిలాగ గుడ్లప్పగించి నుంచునే సరికి, "నువ్వు నాయనా" అని మూడో బెంచీమీద ఉన్న కుర్రాణ్ణి అడిగేడు వాడి నోట్లో బటాణీలు కాబోలు ఉండడం మూలాన్ని మరి మాట రాలేదు వాడికి. ఆ పాకంగా యింకొణ్ణి, మరొణ్ణి అడిగి, భటాల్ని కుడి పక్కకి తిరిగి అక్కడ కేటాయింపుగా ఉన్న స్త్రీ బృందంలో ఓ అమ్మాయిని, "నువ్వు అమ్మా" అన్నాడు. ఆ అమ్మాయికి, పాపం, లేచినుంచుని సదు అప్పగించేయ్యాలో, ఎలాగా సుద్ద లేకపోతే నవ్వేసు యింక లేకపోక్కర్లేదో ఏవిటో తెలియక, కొంచెం సరుసుని, వవక్క జరిగి, బెంచీ చేసి నడిరినించి, తల గోడకి కేశకొస్తూ చేతులో ఉన్న పుస్తకం కాస్తా టేబిలుమీద జార్చేసింది, అంతవాకూ అప్పటికే అక్షరాలయినా మరి కంట పడకుండాను!

సరి. గంట కొట్టేసేరు.

క్లాసయిపోయింది.

హెడ్మాస్టరుగారు వెళ్ళిపోయారు.

"స్టూడెంట్సుని బతిమాలుకుంటాలేవిటయ్యా, యీ హెడ్మాస్టరూ?" అన్నాడు ఓ స్టూడెంటు.

"అది కాదయ్యా ఆయన మాస్టరే అంత" అన్నాడు మరొకడు.

"ఏవిటా మాస్టరు?"

"నాయనా, అమ్మా అన్నాడా మరి! ఆ రెండూ కలిపి చూడు ఏం అవుతుందో?" అన్నాడు జానకి రామయ్యగారు కొంచెం వెళ్ళేసరికి, "నాయనమ్మ" అని కాటికాయలం తేసి అక్షరాలు బోర్డుమీద, ఆ మర్నాటి కయితే స్కూలు గోడలమీద అంతటంతేను.

వారంరోజులు తిరగేసరికి జానకిరామయ్యగారికి ఓ పది ట్యూషన్లు కుదిరేయి. రెండో వారం తిరగలేదు. ఇద్దరు మేష్టరు యింటిమీదికి దాడి!

"ఏమండీ, మీరు హెడ్మాస్టరుగారుకదా అని యింతో యిదిగా చూసుకుంటూ ఉంటే, యీ అన్యాయం యేవయినా బావుందీ మీకు?" అన్నారు గురుమూర్తి మేష్టరు.

"ఏవిటి? అన్యాయంనా? ఏం చేసేను?" జానకి రామయ్యగారు విస్తుపోయేరు.

"చెప్పండి, వెంకట్రావు మేష్టారూ, మీరే చెప్పండి" గురుమూర్తి ఆ రెండో మేష్టార్ని హెచ్చరించేడు.

"ఏమయినా రివాజొప్పిన పని చేసేరండీ మీరు" వీలు విమిలివట్లన్నా గొంతుక దృఢంగానే వినిపించింది.

"అసలు ఏవిటో చెప్పరేమండీ?" జానకి రామయ్యగారు పునఃపృచ్ఛ.

"ఇంకా యేలా చెప్పాలండీ, మీకు మట్టుకు తెలియదు కనకనా?"

"మా నోటితోనే వాగించాలండీ, పుండు మీద కారం జల్లినట్టూ?"

అసలు గొడవ యేవిటంటే వాళ్ళ క్లాసు స్త్రాలకి జానకిరామయ్యగారు ట్యూషను చెయుతున్నారట. అది మహాపరాధం.

"మా వీధిలోనే ఉన్నారు కనక దగ్గరగా ఉంటుందని కాబోలు వొస్తున్నారు, నేనేం చెయ్యను?" అంటాడు జానకిరామయ్య.

"మీ వీధుల్లో ఉన్నంతమాత్రాన్న సరిటండీ? మా క్లాసుల్లో చదవడం లేదూ వాళ్ళు? ఇన్నేళ్ళాయి యీ వీధుల్లోనే చెప్పించుకుంటున్నారా ట్యూషన్లు?"

జానకిరామయ్య కొత్త పట్టుదల మనిషి. "అయ్యా, వాళ్ళకి ఎవరు నచ్చితే వాళ్ళచేత చెప్పించుకుంటారు. క్లాసు మేష్టారి దగ్గరే చెప్పకోవాలన్న నిర్బంధం ఏమీ లేదు కదా" అనేడు ఖచ్చితంగాను.

అర్థ సంవత్సరం పరీక్షలొచ్చేయి. స్టూడెంట్సులో అలజడి. మేష్టర్లకి లేవాలు, ట్యూషన్లకి గిరాకీ హెచ్చుగా వుంది.

పరీక్ష లయేయి.

పేపర్లు దిద్దేరు. నూటికి అరబ్బై మంది



ప్యాసే. చిన్న క్లాసుల్లో అయితే మరీని. ఆ ఉండిపోయిన వాళ్ళల్లో హెడ్మాస్టారి రెండో కొడుకు ఒకడూ. రెండో ఫారం రోజులు.

మామూలుగా చూస్తే ఒకడికి బొట్టు చీలుస్తే అక్షరంముక్క వున్నట్టు కనపడదు. పేపరు దిద్దడంలో ఎక్కడా అక్రమం కనిపించదు. హెడ్మాస్టారి కొడుకే ఫేలయిపోతే ఇంక పక్షపాతం అనుకోవడం ఎలాగా? మరి యింతమంది ఎలా ప్యాసయినారూ!

* * *

నాలుగోజులనాడు "శాస్త్రి" వొచ్చేడు. శాస్త్రి అంటే—జానకిరామయ్య గారితో స్కూల్ ఫైనలు దాకా చదివి, అక్కడితో తన చదువుకి శాలారిచి పోషం కష్టపడి, ఇదా చాల్లనుకొని, ఏదో ట్రెయినింగు అయి, కుర్రాళ్ళకి చదువు చెప్పడానికి పూనుకున్నాడు పాపం గొరో. జానకిరామయ్య యింట్లోనే బస చేసేను. ఏవో మాటల సందర్భంలో అన్నాడు—గోగినాయుడు ఓ పాతిక రూపాయలు ఇవ్వాలని.

"ట్యూషనురాళ్లు బాకీపడ్డ బాపతా?" అన్నాను.

"అవేం. అది ఎప్పటికప్పుడే వసూలు చేసి స్తాను. జీతం తిరిగిన వారంలోపల ముడుపు చెల్లించకపోతే పిల్లని బల్లమీద కూచో నిస్తానా!" అన్నాడు శాస్త్రి సగర్వంగా.

"అంత బాధ పడకపోతే ఆ ప్రాపిక ధాన్యం కొలిచిమనకూడదూ? ఏ దాదికి సరిపడానూ?" అన్నాను.

"ఓస్, వాళ్ళే అంత దరిద్రులనుకున్నావు కాబోలు. అసలు పల్లెటూళ్ళ వాళ్లకున్న తెలివి తేటలు మనకేవి? సర్వం అయిన మేతరివి కదా, మధ్యలో నీకు బదిలీ అయిపోతే? కొలిచేసిన ధాన్యం నాకు తిరిగి తీసుకోలేను కదా. అదలా ఉండనీ. మధ్యలో నాకు కొంచెం మార్చుకుందామనుకుంటే విలుండొద్దూ" అన్నాడు శాస్త్రి. ఈ రెండో దానిక్కూ నాకు బోధపడ్లేదు.

"మధ్యలో ఎందుకు మార్చుకోవాలి—టీచరు పనియున్నవాడైతేనూ?"

"అక్కడే పొరపాటు పడుతున్నావు. క్లాసు టీచర్ని కేసైనప్పుడూ, నాకు ప్యాసు కావాలి అనుకున్నప్పుడూ పరువుతో వాటికేం పని?" అన్నాడు శాస్త్రి.

"పోనీ. అలా అనుకున్నా లెక్కలకి ఒకడూ, పయిస్కూలుకి మరొకడూ, యిలా యిద్దరు ముగ్గురు మేస్టర్లుంటారుగా. చిన్న క్లాసులలో పయినసూ?" అని అడిగేను.

"అవునూ. అయితే మాలో మాకు ఐకమత్యం లేదూ? నాకు ట్రాకిని నువ్వు పెన్సిల్లో ప్యాసుచేస్తే నీవాళ్లని నేను ఇంగ్లీషులో ప్యాసు చెయ్యనూ?"

అయితే మెంతలిమీద..." నా మాటకి అడ్డొచ్చి—"పంచుకుంటాం..." అన్నాడు శాస్త్రి. ఆ బాపతు పేన యీ పాతిక రూపాయిలా గోగినాయుడి దగ్గర నుంచి రావలసినది.

"అయితే క్లాసుల్లో మీకేమీ చెప్పరన్న మాట" అన్నాను.

"చెప్పాలనే వుంటుంది మాకూను-కానీ", నిజం ఒప్పుకుంటున్నాడు శాస్త్రి. "వాళ్ళకి బోధపడేటట్లు చెప్పే సమర్థత మాకు వుండొద్దూ? అసలు మా కొచ్చిన చదువెంత? దానికితోడు అందాకా ఇంగ్లీషులో నడుస్తున్న బండిని, కొంత తెలుగని, హిందీ అని కొంతలో మార్చి చేసిన ఎక్కిరింపులని, అదని యిదని—ఓ పటక నడిచింది నా ట్రెయినింగూ?"

ఇన్ని మార్కే అంటూంది మళ్లీ తంత్రరాల్ని

# ★ దున్నని పంటు ★

కంటే ట్యూషను రాపావుణాకే ఎక్కువ వాల్తాయంటాం, వేంవిటీ?"

"కాదుమరి! పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతారు. అవి తెలుసే జవాబులు రాయొచ్చు. ఇంకా మాట్లాడితే అవి చెప్పినవాడిచేతే రాయింపించుకోవచ్చు!"

"ఓస్స!" అన్నాను, ఆశ్చర్యపోయి.

"ఓసి లేదు గోచీ లేదు. ఆ చిన్నయ్య కుపార్ని చూడూ. ఇంటరువాళ్ళకి చెబుతున్నాడు మళ్ళీని. ముఖ్యంఅయిన కొశ్చన్లు చెప్పి, అన్సర్లు చెబుతాను రాసుకొమ్మన్నాడు. ఒక్కడు రాసినా?"

"మరి?"

"వాళ్ళు రాసుకుంటే స్పెల్లింగు తప్పులు వొస్తాయిట. 'మీరే రాసియిచ్చెయ్యండి మేస్టారూ, ప్రైవుచేయించేసుకుంటాం' అన్నారు వాళ్ళు. అలాఅయితే కొన్ని తేగిరం పూర్తవుతుందనికూడానూ, పైగా, కాలేజీ క్లాసుల్లోనే అలాఉంటే మరి అవగా ఎంత, వ్రతగాయ కొసులు!" అ డు వాడు.

పెద్దపరీక్షలకి చాలాసీరియస్గా ఉండాలనుకున్నాడు జానకిరామయ్యగారు. అన్సరు పుస్తకాలకి కవరుమీద "సూచనలు" సైక్లోస్టైలు చేయించేరు. ముఖ్యమయిన సూచన మర్రాళ్ళు నంబర్లేకాని పేరు రాయడానికి వీలేదనీ, పేరురాసిఉన్న పుస్తకాలు రద్దు చేసేస్తారనీన్నీ. ఈ సూచనలు యింకా సైక్లోస్టైలు అవుతూఉండగానే ఉప్పందిపోయింది మేష్టర్లకి. హెడ్మాస్టరుగారు గడసరి అయితే కావచ్చునుకాని వాళ్ళుమాత్రం ఏం తీసిపోయారూ? పెద్దఫారాల మాష్టర్లూ చిన్నఫారాల మాష్టర్లూ పిచ్చాపాటీ మాట్లాడుకోవడంలో దీని నిగ్గు యింకా తేలిపోయింది, యీ నెంబర్లు యిలాఉండవనీ, రూపభేదం పొందికే నంబరింగు అవుతాయి అనీ, తిరిగి మార్కులుపడ్డతర్వాత స్వస్వరూపం స్వీకరిస్తాయి అనీన్నీ.

పరీక్షలు దగ్గిర పడుతూన్న కొద్దీ సుఖాసంగా మెసులుతున్నాడు హెడ్మాస్టరుగారు. ఆయన కదలికలో ఏదో చురుకుదనం, కళ్ళలో తీక్షత పెదిమలకి మాత్రం సీలు!

పరీక్షలయేయి. ఏరోజు పేపర్లకట్టలు ఆరోజు హెడ్మాస్టారింటికి చేరుకున్నాయి. ఇంకఆయన వాటిని ఓసారి చూసి నంబర్లుమార్చి వేసి, మేష్టర్లకి పంపాలి దిద్దడానికి. భోజనం అదీ చేసి, తాంబూలం అదీ వేసుకుని, రాత్రి తొమ్మిది దాటింతరవాత పూనుకున్నాడు జానకి రామయ్యగారు, యీ పనికి.

"పకే యిప్పుడారోయేవిటి కుదిరింది ముహూర్తం వీటికి? అర్ధరాత్రి అంకమ్మ శివాలని" పూర్ణమ్మగారు పక్కమీద దుప్పటి దులిపివేస్తూ ఓ చిన్నకేక పారేసింది.

"ఎంతసేపు అరఘంటలో తెమిల్చి పారేస్తాను. నువ్వలా కూర్చుని యీ నెంబరు వేస్తూ ఉండూ, నేను చెబుతూ ఉంటాను" అన్నాడాయన.

ఆవిడ పెన్ను పట్టుకొక్కుచుంది. ఈయన నెంబరు చెబుతున్నాడు. ఓ పది నెంబర్లు రాసేసరికో, పూర్ణమ్మగారు కుర్చీకి చేరబడిపోయి, కలం జారవిడిచేసి జముల్లో బద్దలగొటినటు నవ్వుతోంది.

(64-వ పేజీ చూడండి)


## డూమెక్స్ బేబి సోప్ అద్భుతమైన దనుకుంటాను!



భారతదేశమంతటా తెలిసైన తల్లులు డూమెక్స్ వాడుచున్నారు—అది ముచ్చటైన లేతగులాబీ బేబి సోప్. అందుకాశ్చర్య మేమీ లేదు. ఎందుచేతనవగా డూమెక్స్ ఉత్రవరితే గుణముమ గలిగియున్నది. అది బిడ్డల చర్మముమగావి కళ్లనుగావి మంటబెట్టవియదు. డూమెక్స్ బేబి సోప పోలితీన్ కేవర్లో చుట్టబడి ప్రత్యేక లేత గులాబీ మరియు ఏలంపే కెట్లో మీకు లభించుచున్నది.

డూమెక్స్
బేబి
సోప్
బిడ్డల చర్మమునకు
శ్రేష్ఠమైనది.




డూమెక్స్ ప్రైవేట్ లిమిటెడ్.
వేవెల్ హౌస్, బెల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

# ★ మున్నుని వంటు ★

(36-వ పేజీ తరువాయి)

"ఆఁ ఏ విటావిరగబాటు, ఎవరైనా చూస్తే హిస్టీరియా అనుకోగల్రు!" యీ వింత పరిస్థితికి ఆశ్చర్యపోతూనే మందలించేడు జానకి రామయ్యగారు.

ఈ ముక్క ఆవిడ చెవినిపడనేలేదు. సముద్రపు కెరటాలాగ తెరలు తెరలుగా పొంగివొస్తున్న నవ్వు ఆపుకోలేక, తలెన్ను తిప్పి, తబ్బిబ్బయి అమాంతంగా చెయ్యి టేబిలుమీదికి చాపి తనూ వాలిపోయింది ఆ చేతిమీద. అయిదునిముషాలయినా, ఆ నవ్వుకి ఆమె ఊర్ధ్వభాగం అలా అదురుతూనే ఉంది; తలలో పువ్వులు తీ అలల్లో కొటుకున్నట్లు అలా కదులుతూనే ఉంది, కిందికీ మీదికీని.

"ఎందుకలా యిదయిపోతున్నావ్, చెబుతూ ఉంటేనూ?" హెచ్చరించేడు జానకిరామయ్యగారు. అప్పటికీ ఆమె నవ్వు ఆగలేదు. మరి మాటలేకుండా, అలా నవ్వుతూనే తన చేతిలో ఉన్న అన్సరుబుక్కు ఆయన చేతిలో పెట్టింది. "శ్రీరాములవారి దయ" అన్సరుపుస్తకం కవరుమీదనే ఎవడో స్ఫుటంగా యిష్టదైవతా ప్రార్థన చేసుకున్నాడు. "అమ్మనాయినా, యీ వెధవలకి ఏం సాంకేతికాలు!" అనుకున్నాడు జానకిరామయ్యగారు. రీనంబరింగు అక్కడికి కట్టిపెట్టి పేపరు తనిఖీ చెయ్యడం ఆరంభించేరు. ఓ దానికి మధ్య కట్టు ముడిమీద సిరా పూసి ఉంది; యింకో పేపరుకి చిట్టచివర అన్సరు పేజీమీద * గుర్తుంది; మరోదానికి మార్జిన్లో చిన్న కలవపువ్వు చిత్రించేడు ఓ కళాకారుడు అన్నగు ఆలోచిస్తూను. అలా చూస్తూన్న కొద్దీ పరిపరి విధాల కొంటెగురులు. తీవ్రంగా ఆలోచించేడు జానకిరామయ్యగారు. పావుగంటలో స్ఫురించింది పెయిటు. ఆపాళంగా భార్యాభర్తలు యిద్దరూ కూచుని యింపోజిషను రాయడానికి ఆరంభించేరు. అక్కడికక్కడే పేరి తీసి ఓ పది పుస్తకాలమీద "శ్రీరాముల వారిదయ" అని రాసేరు; మరో పది పేపరు పుస్తకాలకి మధ్య కట్టుముడి మీద సిరా పూత పూసేరు. యింకో యిరవై యింటికి మార్జినలో కలవపువ్వులు వెలిసేయి; వేరే కొన్నింటికి "బి కోజు" మార్కులూ, "దర్ ఫోర్" గుర్తులూ—ఆ రాత్రిలా అదేపనీ ఆ దంపతులకి!

దిద్దడానికి వొచ్చేయి పేపరు మేష్టర్లకి. చాలా గప్ చిప్ గా యీ సంగతి కావలసిన వాళ్ళందరికీ తెలిసిపోయింది. పిల్లల తండ్రులూ, పినతండ్రులూ, మేనమామలూ, తదితర గార్డియన్లూ వొచ్చి యీ ఆచార్య దేవులని యథాశక్తిగా సేవించుకుంటూనే ఉన్నారు. తేలుపాగిపోతూనే ఉన్నాయి.

"ఓ మండలం చదివించుకో - బహుశా? పలుకుకు కలిసి సాయంపట్టాలి మీవాణ్ణి యీ కేష్మైనా కిటాలా?"

"బాబ్బాబు! నలభైరూపాయి లిచ్చుకో మంటే పచ్చిపోనూ, పిల్లాణ్ణి!"

"ముప్ఫయిసావంటావు. అవునా? ఊఁ కానీ మొదట్నుంచి తెలుసున్న వాడివి కాబట్టి కాదనడానికి కొర్గదు. ఊఁ. సాయంకాలంలోపల యిచ్చేసుకో."

"తొఁకు ముప్ఫయ్యంటే టిసేసేది బాబూ. తొఁకు కుంతాలో సంపాలకానీ"

"అయితే యేఁవిటంటావ్? పాతికయినా ముట్టచెప్తావా లేదా? మూళ్ళావా, యింకా ఎన్ని పేపర్లున్నాయో దిద్దవలసినవి! వాళ్ళంతా వొస్తారు. మరి ఓ ఖర్చునీతోనే కూచుంటే మాకు పనెలాగ అవుతుంది?"

"సిత్తం బాబు. పొద్దు గూకుటికొస్తాను."

"ఆఁ, వెళ్లు. చూడూ, సాయంకాలం వొచ్చినప్పుడు మీకుర్రాణ్ణికూడా తీసుకురా."

"ఆడెందుకు బాబూ? మల్లీ రాయిత్తారేటి? సదివిందంతా మరిసేపోను!"

"అది కాదురా. వాడి పేపరేదో వాడు పోల్చుకుని తీసి ఇవ్వాలి. పేపర్నీ కలగాపులగం అయిపోయేయి, వెధవ రాతలూ వీళ్లూనూ!" ★


**పామాలివ్ భారత దేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది**

మీ సౌందర్య పోషణ కొరకు!

ఇప్పుడు తాజాయైన పూల సువాసనతో కూడినది!

పామాలివ్‌యొక్క సమృద్ధియగు మీగడవంటి నురుగు మీ దేహమందలి మలినమును శుభ్రముగా పోగొట్టును. ఎందుచేతననగా దానిలో నుండే సౌందర్య పోషక తైలములు మీ చర్మమును రుద్ది క్రొత్త ఆకర్షణను చేకూర్చును. దానియొక్క తాజాయైన పూలసువాసన చాలా సేపు ఘుమఘుమలాడుచు మీ శరీరమందు వెలయును. పామాలివ్ సబ్బును వాడి మీ చర్మమును మృదువుగా, లేతగా మరియు యౌవ్వనవంతముగా ఉంచుకొనండి.




**పామాలివ్ సౌందర్యము నిచ్చు సబ్బు**

సబ్బుకంటేగూడ . . . ఇది ఒక సౌందర్య పోషణ!